₹ 30

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

జూన్ - 2022

DECCAN LAND, HYDERABAD

118





- ఉన్నదొకే ధరిత్రి - కాపాడుకుందాం!
- రాజ్యకాలాన్ని పెంచిన వాడపర్తి శాసనం
- నదుల పరిరక్షణ తక్షణ అవసరం
- అనునిత్యం అవిటిదైపోతున్న అవని!



ISSN 2581-3188




# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 10 సంచిక: 10 పేజీలు : 60

జూన్ - 2022

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫొటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌ఫోటో
**హంపి**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
అజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288
Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com

**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు
సలహాలు, సూచనలు అందించిన
వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.





# లోపలి పేజీల్లో...



బిద్రీ
దశాబ్దాల కళ



నదుల పరిరక్షణ
తక్షణ అవసరం


కేతవరపు వీరభద్రాచారి ........ కందాళై రాఘవాచార్య ........ 6
'ఓన్లీ వన్ ఎర్త్' - మానవాళి చిరునామా.... (ఎడిటోరియల్) ........ ఎం. వేదకుమార్ ........ 7
ఉన్నదొకే ధరిత్రి - కాపాడుకుందాం! ........ డా॥ ఆర్. సీతారామారావు ........ 9
మహారాజా కిషన్ పర్షాద్ దేవుడీ ........ పరవస్తు లోకేశ్వర్ ........ 11
ఆ పాదాలు ఇప్పుడక్కడ లేవు!!! ........ కామని శివనాగిరెడ్డి ........ 13
ఓన్లీ వన్ ఎర్త్ ........ దక్కన్ న్యూస్ ........ 14
'స్వర్ణ' వివేకంతో నిర్మల నదులు ........ సునీతా నారాయణ్ ........ 15
బ్లాక్ చెయిన్ టెక్నాలజీ! ........ పుట్టా పెద్దఓబులేసు ........ 17
ఢిల్లీలో ఉన్న మన 'హైదరాబాద్ హౌస్' ........ దక్కన్ న్యూస్ ........ 20
నాలుగు గొప్ప చోళ దేవాలయాలు ........ శివశంకరబాబు ........ 21
నదుల పరిరక్షణ తక్షణ అవసరం ........ వి.ప్రకాశ్ ........ 23
ఆరోగ్యం కోసం యోగా ........ ఎస్‌కె. శ్రీహరి ........ 28
ఆధ్యాత్మిక నిలయం హంపి ........ సువేగా ........ 29
బిద్రీ దశాబ్దాల హస్తకళ ........ సువేగా ........ 35
సాదత్ హసన్ మంటో ఐదవ విచారణ ........ ముంగాల రాజేందర్ (జంలో) ........ 37
సాగునీటి ప్రాజెక్టులు - పర్యావరణ పునరుద్ధరణ ........ శ్రీధర్‌రావ్ దేశ్‌పాండే ........ 39
దేశీయ అవసరాలు తీర్చుతున్న ఐసీఐఎల్ ........ ఎం.డి. కరీం ........ 43
జగదేకమల్లుని రాజ్యకాలాన్ని పెంచిన వాదపర్తి శాసనం ........ శ్రీరామోజు హరగోపాల్ ........ 45
చరిత్రకు ఆరుదైన సాహిత్యాధారం "భద్రగిరిశతకం" ........ కట్టా శ్రీనివాసరావు ........ 48
అనునిత్యం అనాథైపోతున్న అవని! ........ డా॥ లచ్చయ్య గాండ్ల ........ 51
అడవిని కాచే ఆడపులి! ........ దక్కన్ న్యూస్ ........ 55
ఆవాలు... లాభాలు... ........ ఆవులోయిన స్వామి ........ 57
పుస్తక సమీక్ష ........ బాలచెలిమి ........ 58


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# ఉన్నదొకే ధరిత్రి - కాపాడుకుందాం!



**2022** సంవత్సరం ప్రపంచ పర్యావరణదినోత్సవానికి స్వీడన్ ఆతిథ్యమిస్తున్నది. ఒకే ఒక్క ధరిత్రి (ఓన్లీ వన్ ఎర్త్) అనేది ప్రచార నినాదంగా ప్రకృతితో సామరస్య పూర్వకంగా సుస్థిరతతో జీవించటం మీద దృష్టి నిలపడం జరుగుతుంది. ఇక ఈ ఏడాది కార్యక్రమాలు అన్నీ సామరస్యం, సుస్థిర జీవనం మీదనే కొనసాగుతాయి.

పర్యావరణ సంక్షోభాలు, విధ్వంసాలు నానాటికీ అధికమవుతున్నాయి తప్ప తగ్గే సూచనలు సమీప దూరంలో కనిపించటం లేదు. మనుషులందరమూ ఈ భూమండలం మీద ఆధిపత్యంతో జీవించడానికే అలవాటు పడ్డట్లున్నాం. ముఖ్యంగా ప్రకృతి మీద మరింత ఆధిక్యతా భావంలో ఉన్నామని కూడా అనిపిస్తుంది.

ఒకే ఒక్క ధరిత్రి లేదా ధరణి అనే మాటను ఒకటికి రెండుసార్లు పైకి అనుకుంటే తప్ప ఆ నినాదంలో దాగిన సందేశ తీవ్రత అర్థం కాదు. మానవులు మనుగడ సాగించడానికి మరో భూమి లేదు. ఉన్నదొకే భూమి. దీనిని మరుభూమిగా మార్చుకునేంత అవివేకులం కావద్దని ఆ నినాదంతో ఏదో ఒక హెచ్చరిక ధ్వనిస్తోంది నాకు. మరో భూమి అంటూ లేకపోవటం, ఉన్న భూమిని కాపాడుకోవటం, పరిరక్షించుకోవటం ప్రపంచ మానవులందరి కర్తవ్యం, లక్ష్యం కూడా కావాలి. ఎందుకంటే పర్యావరణ సమస్యలు, సంక్షోభాలు ఏ ఒక్క విడి ప్రాంతానికో, దేశానికో, ఖండానికో చెందినవి కావు. అవి మానవాళి ఉమ్మడిగా ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షోభాలు. ఇవి ఏ ఒక్కరో ఇద్దరో తేలికగా అధిగమించగలిగినవీ, పరిష్కరించగలిగినవీ కావు.

ఇందుకుగాను మానవులందరం ఉమ్మడిగా గుర్తించాల్సిన అంగీకరించాల్సిన అంశం ఏమంటే మనం ఈ భూమికి అతిథులమే తప్ప అధిపతులం కాదు. కానీ, అధిపతులుగా యజమానులుగా మారుతున్నాం. ఈ ధరణిని పలు విధాలుగా దుర్వినియోగం చేస్తున్నాం. ప్రకృతి, పర్యావరణం మానవుల కోసం కాకపోతే ఎందుకున్నట్లు అనే ఒక అమాయకపు ఆధిక్యతతోనో, నిర్లక్ష్య వైఖరులతోనో మనం ఉన్నాం. ప్రకృతికి సంబంధించి ఒక అప కథనాన్ని ఉమ్మడిగా రచించాం. ఈ చరిత్రను మార్చి చరితార్థులుగా మిగలవలసిన తరుణం కూడా ఇదే.

నిజానికి మానవులంతా ఉమ్మడిగా రాసుకున్న చరిత్ర చాలా సుదీర్ఘమైంది. వాస్తవంగా ఆలోచిస్తే చరిత్ర అనేది అనేక మార్పులతో కూడిన కథనం. ప్రజలుగానీ, ప్రపంచంగానీ ఏటికేడాది, తరం నుంచి తరానికి మార్పు ఏమీ లేకుండా ఉన్నట్లయినా, లేదా అదే అభివృద్ధి అనే వృత్తమే పదే పదే పునరావృతమైనా ఇక ఎంత మాత్రమూ ఈ వలయం నుంచి తప్పించుకునే దారి లేక అలాగే కొనసాగితే ఇక చరిత్ర మనం రాసుకోవటమనేది అంత విలువైన విషయమేమీ కాదు. మార్పులేని స్థితి అంతటా కొనసాగింపబడి దానినే మనం నమోదు చేస్తే దానిని చరిత్రగా చదవటం కూడా అంత ప్రయోజనం లేనివని.